“మనిషి సహజత్వ ప్రక్రియలలో ఐదు విషయాలు ఇమిడి ఉన్నాయి: అవి సుంతీ, నాభి క్రింది భాగములోని వెంట్రుకలను తొలగించుట, మీసములను కత్తిరించుట (కురచగా చేయుట), (చేతి వేళ్ళ మరియు కాలి వేళ్ళ) గోళ్ళు కత్తిరించుట మరియు చంకలలోని వెంట్రుకలు తొలగించుట.”

అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకుతూ ఉండగా నేను విన్నాను: “మనిషి సహజత్వ ప్రక్రియలలో ఐదు విషయాలు ఇమిడి
ఉన్నాయి: అవి సుంతీ, నాభి క్రింది భాగములోని వెంట్రుకలను తొలగించుట, మీసములను కత్తిరించుట (కురచగా చేయుట), (చేతి వేళ్ళ మరియు కాలి వేళ్ళ) గోళ్ళు కత్తిరించుట
మరియు చంకలలోని వెంట్రుకలు తొలగించుట.” [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాం ధర్మములోని ఐదు స్వాభావిక ఆచరణల గురించి తెలియ జేసినారు. ఇవి గతించిన ప్రవక్తల సున్నత్’లోని భాగముగా కూడా ఉండేవి. వాటిలో మొదటిది: ‘అల్ ఖితాన్’ (సుంతీ) – అంటే పురుషులలో శిశ్నాగ్రమును కప్పుతూ వదులుగా ఉండే చర్మాన్ని కత్తిరించుట, అలాగే స్త్రీలలో సంభోగపు ప్రదేశానికి (యోనికి) పై భాగాన ఉండే యోని శీర్షాన్ని కత్తిరించుట. రెండవది: ‘అల్’ఇస్తిహ్’దాద్’ – అంటే జననాంగాలపై మరియు జననాంగాల పరిసరాలలో మొలిచే వెంట్రుకలను తొలగించుట. మూడవది: మీసాలను కత్తిరించుట (కురుచవిగా చేయుట). నాలుగవది: గోళ్ళు కత్తిరించుట. ఐదవది: చంకలలోని వెంట్రుకలు తొలగించుట.

https://sunnah.global/hadeeth/te/show/3144